బోనం.. వైభవం

కూకట్‌పల్లిలో కనుల పండువగా బోనాల జాతర





మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు






ప్రత్యేక అలంకరణలో మూసాపేటలోని చిత్తారమ్మ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆదివారం బోనాల జాతర కనుల పండువగా జరిగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి ఆలయాలకు పోటెత్తారు. మహిళలు ఇంటి వద్ద బోనాలతో బైలెల్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సాయంత్రం ఫలహారం బండ్ల వద్ద పోతరాజుల విన్యాసాలతో అక్కడ ఉన్న భక్తుల్లో ఉత్సాహం నింపారు. జానపద పాటలతో అమ్మవారి ఆలయాల పరిసరాలు మార్మోగాయి. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, ఎంపీ కేశవరావు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మెదక్ మాజీ ఎంపీ విజయశాంతి, కార్పొరేటర్లు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం







మూసాపేట చిత్తారమ్మ ఆలయంలో బోనాలు సమర్పిస్తున్న మహిళలు, దర్శనానికి క్యూ కట్టిన భక్తులు



మూసాపేటలో సామూహిక తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



మూసాపేటలో సామూహికంగా బోనాలను సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు



కేపీహెచ్‌బీ లోధా మెరీడియన్ అపార్ట్‌మెంట్స్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీశ్ రెడ్డి



తోటలో జరిగిన బోనాల వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే



చిత్తారమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆయన సతీమణి శ్యామలాదేవిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు





వివేకానందనగర్‌లో బీజేపీ నాయకురాలు విజయశాంతి



మూసాపేట బోనాల వేడుకల్లో ఎంపీ కే. కేశవరావు



హైదర్‌నగర్ జయదుర్గ మైసమ్మ ఆలయంలో కార్పొరేటర్



ధరణి నగర్‌లో కనకదుర్గమ్మ తల్లికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న కాలనీవాసులు



ఫలహారం బండిని లాగుతున్న భక్తులు



బోనం తీసుకెళ్తున్న మహిళా భక్తులు



మూసాపేటలో ప్రసాదం పంపిణీ చేస్తున్న బాబూరావు



పీజేఆర్‌నగర్‌లో అమ్మవారి పూజల్లో మారెళ్ల శ్రీనివాసరావు



చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఎమ్మెల్యే, కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు



నల్లపోచమ్మ ఆలయంలో దొడ్ల రామకృష్ణగౌడ్



అమ్మవారిని దర్శించుకుంటున్న గొట్టిముక్కల వెంగళరావు

కళాసిల్క్ చేనేత హస్తకళ ప్రదర్శనకు ఆదరణ

మోతీనగర్: మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో కొన్ని రోజుల నుంచి నిర్వహిస్తున్న కళాసిల్క్ చేనేత హస్త కళ ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తుందని నిర్వాహకులు సంజయ్‌జైన్, వినోద్ జైన్ పేర్కొన్నారు. ఈ మేళాలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చేనేత కార్మికులు తయారు చేసిన వివిధ రకాల చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మేళా ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. అన్ని రకాల డెబిట్, క్రెడిట్ కార్డులు ద్వారా కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత వాసులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



కళాసిల్క్ చేనేత హస్తకళ ప్రదర్శనలో వినియోగదారుల కొనుగోలు

మురుగు.. పరుగు

జీడిమెట్ల: దోమల నివారణకు ఫాగింగ్ చేయకపోవడంపై సుభాష్‌నగర్ డివిజన్ ప్రజలు జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని కాలనీల్లో ఇటీవల దోమలు విపరీతంగా వృద్ధి చెందాయని కాలనీల ప్రజలు అంటున్నారు. దోమలు కుట్టడం వలన కాలనీల్లోని ప్రజలు మలేరియా జ్వరంతో ఇబ్బంది పడతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

◆ కాలనీల్లో రోడ్లపై మురుగునీరు సైతం నిలుస్తుండటంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. మురుగునీరు నిలిచిన చోట సిబ్బంది పట్టించుకుని రోడ్లపై మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దోమల బెడద విపరీతంగా ఉండటం వలన ఈ విషయమై ప్రజలు కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎంటమాలజీ సిబ్బందికి పలుమార్లు తెలిపిన వారు ఫాగింగ్ చేయడం లేదంటున్నారు.

◆ కాలనీల్లో కనీసం వారానికి మూడు సార్లు ఫాగింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఇళ్లల్లో దోమలు విపరీతంగా వృద్ధి చెంది ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని మురుగు సాఫీగా వెళ్లడంతో పాటు ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అల్ఫ్ పర్వతాలపై సాహసయాత్ర విజయవంతం

దుండిగల్: బాచుపల్లిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు స్విస్ అల్ఫ్ పర్వతాలపై సాహసయాత్ర చేసి అత్యుత్తమ విజయాన్ని సాధించారని ప్రిన్సిపల్ బల్జీత్ ఒబెరాయ్ అన్నారు. పాఠశాలకు చెందిన 16మంది విద్యార్థులు ముగ్గురు ఉపాధ్యాయులతో కూడిన బృందం జూన్ 30న పర్వతారోహణకు యూరప్ వెళ్లారు. సాహసయాత్ర పూర్తి చేసుకుని ఈనెల 14వ తేదీన తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు. అక్కడ అతి ప్రమాదకరమైన పర్వాతాలను నిపుణుల బృందంతో కలిసి అధిరోహించారని పాఠశాల ఐజీసీఎస్‌ఈ కోఆర్డినేటర్ షీలా అన్నారు. ఈ సాహసయాత్ర పూర్తి చేసిన విద్యార్థులు వాతావారణ పరిస్థితుల్లోని ప్రతిసవాళ్లను ఏవిధంగా ఎదుర్కోవాలో ఈ సందర్భంగా నేర్చుకున్నారని అన్నారు. యాత్ర పూర్తిచేసుకుని వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం ఘనస్వాగతం పలికారు.

